# 13

# అష్షూరు, ఫిలిష్తీయ గురించిన సంక్షిప్త దేవోక్తులు

## (యెషయా 14:24-32)

14వ అధ్యాయం చివరి భాగంలో అష్షూరు మీదికి ఫిలిష్తీయ మీదికి వస్తున్న తీర్పును గురించి ప్రస్తావించబడినది.

### అష్షూరు గూర్చిన దేవోక్తి (14:24-27)

బబులోనునుండి అష్షూరువరకు అప్పటప్పటికే వచ్చిన మార్పులను గూర్చి ప్రస్తావిస్తూ పండితులు ఏమంటున్నారంటే అదంతా వేరు వేరు కాలాల్లో సంభవించాయని అంటున్నారు.[1] కొందరైతే దీన్ని అంగీకరించడం లేదు.[2] John N. Oswalt గారి ఉద్దేశం ప్రకారం యెషయా ఒక తరాన్నుండి మరియొక తరానికి వ్యత్యాసాన్ని చూపిస్తున్నాడు అంటున్నాడు. అదొక సామాన్య చిహ్నంగా (బబులోను) తరువాత నిర్దిష్టంగా, అక్షరార్థంగా (అష్షూరులకు)[3] ఆపాదిస్తున్నాడు. దేవుని మీదికి సైతం తిరుగుబాటు చేస్తు దండెత్తనున్న ప్రపంచ దేశాల్లోకెల్లా గొప్ప దేశంగా బబులోనును మనం గ్రహించవచ్చు. అలాంటప్పుడు అది ప్రకటన గ్రంథంలో (14:8; 17:5) వలె అది సాంకేతికంగా ఉపయోగించవచ్చు.

> సైన్యములకధిపతియగు యెహోవా ప్రమాణ పూర్వకముగా ఈలాగు సెలవిచ్చుచున్నాడు – నేను ఉద్దేశించినట్లు నిశ్చయముగా జరుగును నేను యోచించినట్లు స్థిరపడును. నా దేశములో అష్షూరును సంహరించెదను నా పర్వతములమీద వాని నలుగద్రొక్కెదను వాని కాడి నా జనులమీదనుండి తొలగిపోవును. వాని భారము వారి భుజముమీదనుండి తొలగింపబడును. సర్వలోకమునుగూర్చి నేను చేసిన ఆలోచన ఇదే. జనములందరిమీద చాపబడిన బాహువు ఇదే. సైన్యములకధిపతియగు యెహోవా దాని నియమించియున్నాడు. రద్దుపరచగలవాడెవడు? బాహువు చాచినవాడు ఆయనే. దాని త్రిప్పగలవాడెవడు?

"ఉద్దేశించినట్లు," "యోచించనట్లు" మరియు "నిశ్చయించినట్లు" (24 వచనం) అనేవి దేవుడు ఉద్దేశించినవి ఆయన చెప్పినట్లు తప్పక నెరవేరును అన్న విషయం నొక్కి వక్కాణించ బడింది. ప్రభువు తన ఉద్దేశాన్ని ప్రకటించాడు "నా దేశములో అష్షూరును సంహరించెదను నా పర్వతములమీద వాని నలుగద్రొక్కెదను" (25 వచనం). ఇది నెరవేరడానికి యెషయా జీవించి, ప్రభువు సన్హెరీబును ఓడించియున్నాడు (యెషయా 37:36, 37; 2 రాజులు 19:32–36). ఈ కార్యంద్వారా దేవుని ప్రజలమీదయున్న కాడి తొలగించివేయబడియున్నది మరియు వారి భుజాలనుండి భారం తొలగించివేయబడియున్నది. "సర్వలోకమునుగూర్చి నేను చేసిన ఆలోచన ఇదే. జనములందరిమీద చాపబడిన బాహువు ఇదే. సైన్యములకధిపతియగు యెహోవా దాని నియమించియున్నాడు."[4] కాబట్టి దేవుడు తన సంకల్పాన్ని ప్రకటించాడంటే, దానిని ఎవ్వడూ మార్చలేడు (26, 27 వచనాలు).

## ఫిలిష్తీయాకు వ్యతిరేకముగా దేవోక్తి (14:28-32)

ఇది యెషయా యొక్క రెండవ ప్రవచనం. దానికి సమయం సందర్భం తేదీలతో సహా స్పష్టం చేయబడింది (6:1లో ఈ దేవోక్తి యొక్క మొదటి తేదీ చూడండి). రాజైన హిజ్కియా అష్షూరీయులతో సంధి సంబంధాలు ఏర్పరచుకోవాలంటూ ఉవ్విళ్ళూరడం గమనించిన యెషయా ఆయా పొరుగు రాజ్యాల్లో ప్రకటించడం మొదలుపెట్టినాడు.

ఫిలిష్తీయా పాలస్తీనాకు నైరుతి దిశగా సముద్ర తీర ప్రాంతానవున్నది. అది డెబ్బైమైళ్ళ పొడవు నలబై మైళ్ళ వెడల్పు కలిగియున్నది. అది ఐదు పట్టణాలకు రాష్ట్ర పరిధిలో సముద్ర అంతర్గత భాగంలోవున్నది. ఇది ఎంతో సారవంతమైన భూమి; "ఈ సముద్ర మార్గము" ఐగుప్తుకు ఉత్తరంగా వెళ్ళడానికి మార్గమైయున్నది. అది ఫిలిష్తీయా భూభాగం గుండ వెళుతుంది.

ఆ సమయంలో ఈ పట్టణాలన్నింటికి ఒకే ఒక రాజున్నాడు. కాని తర్వాత ప్రతి పట్టణానికి ఒక్కో రాజున్నాడు. ఆ ప్రజల్ని ఫిలిష్తీయులని పిలిచేవారు, వారు క్రేతునుండి ఫిలిష్తీయులోని వేరే ద్వీపాలకు వలస వెళ్ళినవారు. ఇక్కడ పాలస్తీన అంటే "వలసవెళ్ళుట" అని అర్థం వస్తుంది కాబట్టి ఈ పేరు యివ్వబడింది.

ఫిలిష్తీయులు అబ్రాహాము (ఆదికాండము 21:32, 34). ఇస్సాకు (ఆదికాండము 26), మరియు మోషే (నిర్గమకాండము 13:17) కాలంనుండే అక్కడవున్నారు. యెహోషువ కాలంనుండి కూడ ఇశ్రాయేలీయులు వారితో పోరాడుతునేయున్నారు. న్యాయాధిపతుల కాలంలో వారు ఇశ్రాయేలీయులను ఎంతగానో అణచివేసియున్నారు. సౌలు రాజు వీళ్ళతో అనేక యుద్ధాలు చేశాడు (1 సమూయేలు 14:52). చివరిగా దావీదు మహారాజు వారిని అణచివేశాడు (2 సమూయేలు 5:25). సొలొమోను వారి ప్రాంతాలను పరిపాలించాడు (1 రాజులు 4:21). అయినప్పటికి వారు తమ ప్రత్యేకతను ఏదో ఒక విధంగా నిల్పుకున్నారు. ఇశ్రాయేలీయులను వేదించారు. ఈ వేదింపు క్రీ.పూ. వెయ్యి సంవత్సరాల వరకు కొనసాగుతూనే ఉన్నది.

> రాజైన ఆహాజు మరణమైన సంవత్సరమున వచ్చిన దేవోక్తి:
> - ఫిలిష్తీయా, నిన్ను కొట్టిన దండము తుత్తునియలుగా విరువబడెనని అంతగా సంతోషింపకుము
>
> సర్పబీజమునుండి మిడునాగు పుట్టును
> దాని ఫలము ఎగురు సర్పము.
> అప్పుడు అతిబీదలైనవారు భోజనము చేయుదురు
> దరిద్రులు సురక్షితముగా పండుకొందురు
> కరవుచేత నీ బీజమును చంపెదను
> అది నీ శేషమును హతము చేయును.
> గుమ్మమా, ప్రలాపింపుమీ, పట్టణమా, అంగలార్పుమీ
> ఫిలిష్తియా, నీవు బొత్తిగా కరిగిపోయియున్నావు
> ఉత్తరదిక్కునుండి పొగ లేచుచున్నది
> వచ్చువారి పటాలములలో వెనుకతీయువాడు ఒకడును లేడు
> జనముల దూత కియ్యవలసిన ప్రత్యుత్తరమేది?
> యెహోవా సీయోనును స్థాపించియున్నాడు
> ఆయన జనులలో శ్రమనొందినవారు దాని ఆశ్రయింతురు అని చెప్పవలెను.

క్రీ.పూ. 715లో రాజైన అహజ్య మరణించినప్పుడు అతని కుమారుడు హిజ్కియా రాజైనాడు (28 వచనం). ఆహాజు యొక్క పనికిమాలిన విధానాం ద్వారా యూదా తన ప్రతిష్ఠతను పోగొట్టుకున్నది. అష్షూరుకు లొంగిపోయి కప్పం చెల్లించే స్థాయికి దిగజారింది. Terry Briley గారు చెప్పినట్లు 28 మరియు 29 వచనాలు "క్రీ.పూ. 721లో షాల్మనేసర్ III మరణానంతరం అష్షూరు ఎంతో దుస్థితిపాలైందో అన్న సంగతి చెబుతున్నాయి."[5]

30వ వచనం అనేది 32 వచనంలోని ప్రశ్నను వేయడానికి ఆస్కారంగావున్నది. "నిస్సహాయులు" మరియు "ఆకారంలోవున్న" (30 వచనం) వారికి ఆహారం యివ్వబడుతుంది, రక్షణ కల్పించబడుతుంది. వారికి ఆహారము, రక్షణ నిశ్చయంగా ప్రభువైయున్నాడు. ఫిలిష్తీయా తప్పక నాశనమవుతుంది, ఏవిధంగానూ నిలిచియుండదు, దాని "బీజము" కరువుచేత చంపబడును, దాని మీద ఆధారపడేవాళ్ళందరు "నాశనం" చేయబడతారు.

"గుమ్మమా ప్రలాపించుము" అనే మాట 31 వచనంలో ఎలాంటి రక్షణగాని లేనేలేదని అర్థం చేసుకోవలసియున్నది. ఒక పట్టణంలో ప్రవేశించాలంటే మొట్టమొదటిగా గుమ్మంలో గుండ ప్రవేశించి దాన్ని ముట్టడించడం ఈ రోజుల్లో పరిపాటి. ఒక్కసారి గనుక గుమ్మము దెబ్బదిన్నదంటే ఆ పట్టణం నాశనమైనట్టేనని అర్థం. ఈ గుమ్మాల (లేదా ద్వారాల) దగ్గర ఎంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారు. "ఉత్తర దిక్కునుండి పొగవస్తుంది" అంటే అష్షూరు వారు కాల్చివేసిన పట్టణాలనుండి ఆ తర్వాత సైన్యాలు దక్షణంగా పురోగమిస్తున్నారు.

యూదాకు వచ్చిన సమస్యకున్న జవాబేంటి? "ప్రభువు" ఒక్కడే సమస్యను పరిష్కరించి సహాయం చేసేవాడనియు కష్టకాలంలో ఆదుకునేవాడాయనే అని యూదా తెలుసుకొనవలసియున్నది (32 వచనం). "ఒకవేళ మనకు ఆయుధం, ధనం, ఔషదం, ఉంది అనుకుంటూ వాటి మీద ఆధారపడినామంటే మనలను మనం మోసపుచ్చుకున్నట్టే అవుతుంది, ఒకవేళ కుయుక్తిగా ప్రవర్తన పనులు జరుగుతాయని మనం అనుకుంటే మనలను మనం మోసపుచ్చుకున్నట్లే. నిబ్బరత అనేది మనలోనుండే రావాలిగాని మరెక్కడ అది దొరకదు సుమా"[6] అని John N. Oswalt గారు అన్నాడు.

---

సూచనలు

[1]John Willis ఈ దేవోక్తుల కాలమును క్రీ.పూ. 701లో సన్హెరీబు కాలములో ఉంచాడు. (John T. Willis, *Isaiah,* The Living Word Commentary on the Old Testament [Abilene, Tex.: ACU Press, 1980], 219.) [2]Edward J. Young, *The Book of Isaiah,* vol. 1, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1065), 449-50. [3]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 327. [4]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 146. [5]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 188. [6]Oswalt, 333.